
# తెలంగాణ సెటిలర్స్ ఫ్రంట్ 2008 లక్ష్యాలు ఏవి?




### జూలై 24 తరువాయి

**94. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1997, ఆగస్టులో మారోజు వీరన్న తెలంగాణ మహాసభను స్థాపించాడు
2. తెలంగాణ మహాసభ మొదటి సభ 1997, ఆగస్టు 11న సూర్యాపేటలో జరిగింది
3. సూర్యాపేట సదస్సును ధోఖాతిన్న తెలంగాణ సదస్సు అంటారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2, 3 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి

**వివరణ –** 1997 ఆగస్టులో 'భౌగోళిక తెలంగాణలో బహుజన రాజ్యం' కావాలనే లక్ష్యంతో మారోజు వీరన్న తెలంగాణ మహాసభను స్థాపించాడు.
- తెలంగాణ మహాసభ మొదటి సభ 1997, ఆగస్టు 11న సూర్యాపేటలో జరిగింది.
- సూర్యాపేట సదస్సును 'ధోఖా తిన్న తెలంగాణ' సదస్సు అంటారు.
- మారోజు వీరన్న అజ్ఞాతంలో ఉండటంతో సూర్యాపేట సదస్సుకు చెరుకు సుధాకర్ అధ్యక్షుడిగా వి. ప్రకాశ్ కార్యదర్శిగా కొనసాగారు.
- తెలంగాణ మహాసభ కాచిగూడలోని సుప్రభాత్ హోటల్ కాంప్లెక్స్ కేంద్రంగా పనిచేసింది.
- సూర్యాపేట సభలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గురించి తీర్మానాన్ని వి. ప్రకాశ్ ప్రవేశపెట్టగా సభ చప్పట్లతో ఆమోదించింది.
- తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం వి.ప్రకాశ్ ఎడిటర్‌గా తెలంగాణ మహాసభ మాసపత్రికను వెలువరించారు.

**95. వరంగల్ డిక్లరేషన్‌ను గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి మహబూబ్ నగర్ జిల్లాకు సాగునీటి వసతి కల్పించి కరవును రూపుమాపాలి.
2. కనీస వేతన చట్టాన్ని సవరించి, అమలు చేయాలి. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఉండాలి
3. తెలంగాణలో ఉర్దూ రెండో అధికార భాష, ఆ భాషా సాహిత్యాలకు తగిన గౌరవ ప్రతిపత్తిని కల్పించాలి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 2, 3 సరైనది
సి) 3 సరైనది డి) పైవన్నీ సరైనవే

**జవాబు :** డి

**వివరణ :** కౌలుదారీ చట్టాన్ని అమలు చేసి ప్రభుత్వ భూములను భూమిలేని పేద రైతులకు పంచాలి. 1/70 చట్టాన్ని అమలు చేయాలి. గిరిజనుల భాషకు, సంస్కృతికి రక్షణ కల్పించాలి. గోదావరి మీద ఇచ్చంపల్లి సాగునీటి ప్రాజెక్టును మాత్రమే నిర్మించాలి. ముంపునకు గురిచేసే పులిచింతల ప్రాజెక్టును నిలిపేయాలి. నాగార్జునసాగర్ నుంచి తెలంగాణకు రావాల్సిన న్యాయమైన నీటి వాటా ఇవ్వాలి. నల్లగొండ జిల్లాకు నీరు అందించాలి.
- కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి మహబూబ్ నగర్ జిల్లాకు సాగునీటి వసతి కల్పించి, అక్కడి కరవును రూపుమాపాలి. సింగరేణి బొగ్గును తెలంగాణ ప్రజల అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. కనీస వేతన చట్టాన్ని సవరించి, అమలుచేయాలి. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఉండాలి. తెలంగాణలో ఉర్దూ రెండో అధికార భాష, ఆ భాషా సాహిత్యాలకు తగిన గౌరవ ప్రతిపత్తిని కల్పించాలి. తెలంగాణ ప్రాంత ఉద్యోగాల్లో చేరిన తెలంగాణేతరులను వెనక్కి పంపి ఏర్పడిన ఖాళీలను తెలంగాణ వారితో నింపాలి. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ప్రజాభాగస్వామ్యంతో పటిష్టంగా అమలుచేయాలి.

**96. సిద్దిపేట సదస్సు గురించి కింది వాక్యాలను పరిశీలించండి**
1. 1998, ఫిబ్రవరి 14, 15 తేదీల్లో చైతన్య వేదిక ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో సదస్సు జరిగింది
2. ఈ సదస్సులో ప్రజా కళామండలి మొదటి సారి తెలంగాణపై పాటల పుస్తకాన్ని విడుదల చేసింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి

**వివరణ –** సిద్దిపేట సదస్సు – 1998, ఫిబ్రవరి 14, 15
- 1998, ఫిబ్రవరి 14, 15లో చైతన్య వేదిక ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ స్థితిగతులపై భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ జరిగింది. ఈ సదస్సులో ప్రజా మండలి మొదటి సారి తెలంగాణపై పాటల పుస్తకాన్ని విడుదల చేసింది.

**97. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. గద్దర్ నా జన తెలంగాణ మాస పత్రికను ఆవిష్కరించాడు
2. ప్రజాకవి కాళోజి నారాయణరావు 'తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చావో బతుకో' తేల్చుకోవాలన్నారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** బి

**వివరణ :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు నా జన తెలంగాణ మాస పత్రికను ఆవిష్కరించాడు. తెలంగాణ వనరులను కొల్లగొడుతున్న కోస్తాంధ్ర పాలక వర్గాలకు క్విట్ తెలంగాణ అని నినాదం ఇచ్చాడు. 'తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చావో బతుకో' తేల్చుకోవాలన్నారు. ఎన్నికల వల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగేదేమీలేదని ఆకుల భూమయ్య తమ పత్రిక నా జన తెలంగాణలో సంపాదకీయం రాశాడు

**98. కింది వాక్యాలను పరిశీలించి సరికానిది/సరైనది గుర్తించండి.**
- **వాదన (ఎ)** – 2008, మార్చి 1–2 తేదీల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ ఏర్పడింది
- **కారణం (ఆర్)** – తెలంగాణకు సంబంధించి పండుగలు, ఉత్సవాలు మరుగునపడుతున్న విషయాలను తిరిగి ప్రచురించాలన్న ఉద్దేశం

ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

**జవాబు :** ఎ

**వివరణ :** తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ – 2008 తెలంగాణకు సంబంధించి పండుగలు, ఉత్సవాలు మరుగునపడుతున్న విషయాలను తిరగదోడి ప్రచురించాలన్న ఉద్దేశంతో 2008, మార్చి 1–2 తేదీల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ ఏర్పడింది.

**99. తెలంగాణ సెటిలర్స్ ఫ్రంట్ లక్ష్యాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణలో స్థిరపడిన సీమాంధ్రుల్లో అభద్రతా భావాన్ని తొలగించడం
2. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం పోరాటం చేయడం

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి

**వివరణ –** తెలంగాణ సెటిలర్స్ ఫ్రంట్ – 2008
తెలంగాణ ప్రాంతంలో స్థిరపడిన సీమాంధ్రులు అభద్రతా భావానికి గురికాకుండా ఉండాలని ప్రొ. హరగోపాల్, మల్లేపల్లి లక్ష్మయ్య, రామబ్రహ్మం, కోదండరాం, జయశంకర్ సార్ మొదలైన వారి సూచనల మేరకు 2008, అక్టోబర్ 18న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కే శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో తెలంగాణ సెటిలర్స్ ఫ్రంట్ ఆవిర్భవించింది.

**లక్ష్యాలు –**
1. తెలంగాణలో స్థిరపడిన సీమాంధ్రుల్లో అభద్రతా భావాన్ని తొలగించడం
2. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం పోరాటం చేయడం

2009, ఫిబ్రవరి 1న తెలంగాణ రిసోర్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిజాం కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ప్రొ. జయశంకర్, ప్రొ. కోదండరామ్ మొదలైన వారు పాల్గొని ప్రసంగించారు

**100. తెలంగాణ మేధావులు తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి వివిధ జిల్లాల్లో వివిధ పేర్లతో ఉద్యమ వేదికలు ఏర్పాటు చేశారు కింది వాటిలో సరైన జత?**
1. తెలంగాణ పోరాట వేదిక – నల్లగొండ
2. తెలంగాణ చైతన్య వేదిక – మహబూబ్‌నగర్
3. తెలంగాణ ప్రజా వేదిక – మెదక్
4. తెలంగాణ ఉద్యమ వేదిక – రంగారెడ్డి

**జవాబు –** 1

**వివరణ :** తెలంగాణ ఉద్యమ వేదికలు
తెలంగాణ మేధావులు తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి వివిధ జిల్లాల్లో వివిధ పేర్లతో ఉద్యమ వేదికలు ఏర్పాటు చేశారు
తెలంగాణ పోరాట వేదిక – నల్లగొండ
తెలంగాణ చైతన్య వేదిక – మెదక్
తెలంగాణ ప్రజా వేదిక – రంగారెడ్డి
తెలంగాణ ఉద్యమ వేదిక – మహబూబ్‌నగర్

**101. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) 1954, ఫిబ్రవరి 17న సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో జన్మించాడు
2. 1984లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేసి మదన్ మోహన్ చేతిలో ఓడిపోయారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు –** ఎ

**వివరణ –** కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 1954, ఫిబ్రవరి 17న సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో జన్మించారు. కేసీఆర్ మొదట కాంగ్రెస్ పార్టీలో చేరారు. మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ లీడర్‌గా పనిచేశారు. 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరారు. 1983లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి టీడీపీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేసి తన రాజకీయ గురువు అయిన మదన్ మోహన్ చేతిలో ఓడిపోయారు. 1985–2004 మధ్య కాలంలో కేసీఆర్ వరుసగా ఆరుసార్లు (1985, 1989, 1994, 2001, 2004) ఎమ్మెల్యేగా గెలుపొందారు.
- 1996–99 మధ్య కాలంలో చంద్రబాబు మంత్రివర్గంలో కేసీఆర్ రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. 1999 ఎన్నికల తర్వాత కేసీఆర్‌కు డిప్యూటీ స్పీకర్ పదవిని కేటాయించారు. 2000లో చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో తయారైన 'విజన్ 2020' డాక్యుమెంట్లోని అంశాలు నచ్చని కేసీఆర్ ఆ డాక్యుమెంట్‌పై వ్యాఖ్యానిస్తూ 'హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల, మైనారిటీల ప్రసక్తిలేని పత్రం ఇదేం పత్రం? ఇందులో తెలంగాణ అభివృద్ధి గురించి ప్రస్తావనైనాలేదు ఎందుకని?' ప్రశ్నించారు. చంద్రబాబు 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ లేఖ సారాంశాన్ని అన్ని పత్రికలు 'తెలంగాణ రైతులకు ఉన్న గోచీ ఊడిపోతుంది' అనే శీర్షికతో ప్రచురించాయి.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

## నాబార్డ్‌లో...

**నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 102
- పోస్టులు: గ్రేడ్ ఏ అసిస్టెంట్ మేనేజర్
- విభాగాలు: సీఏ, ఫైనాన్స్, అగ్రికల్చర్, కంప్యూటర్/ఐటీ, ఫిషరీస్, ఫారెస్ట్రీ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 15
- వెబ్‌సైట్: https://www.nabard.org

## బీబీనగర్ ఎయిమ్స్‌లో...

**బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 68
- పోస్టులు: ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 19
- వెబ్‌సైట్: https://aiimsbibinagar.edu.in

## సీడాక్‌లో...

**తిరువనంతపురంలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 91
- పోస్టులు: ప్రాజెక్ట్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ టెక్నీషియన్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 16
- వెబ్‌సైట్: https://careers.cdac.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

### పోటీ పరీక్షల ప్రత్యేకం

- పోటీపరీక్షల ప్రత్యేం : కరెంట్ అఫైర్స్, డీఎస్సీ, ఎస్‌జీటీ : ప్రాక్టీస్ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# I have been working here.... the last year

డీఎస్సీ, ఎస్‌జీటీ ప్రత్యేకం
ప్రాక్టీస్ టెస్ట్

### జూలై 25 తరువాయి

### తెలుగు మెథడ్స్

**51. కశ్మీరీ, పంజాబీ, దర్దీ భాషలు వేటికి చెందినవి?**
1) మహారాష్ట్ర ప్రాకృతం
2) మాగధ ప్రాకృతం
3) శౌరసేని ప్రాకృతం
4) పైశాచీ ప్రాకృతం

**52. 'శిశువు తన సౌందర్య దృష్టిని, ఆనందానుభూతిని వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష' అని నిర్వచించిన వారు?**
1) రైబర్న్ 2) బల్లార్డ్
3) మహాత్మాగాంధీ
4) గొడవర్తి సూర్యనారాయణ

**53. బోధన భాష ఆంగ్లానికి ప్రాముఖ్యత తగ్గించి దేశ భాషలకు ప్రాధాన్యమివ్వాలని ఏర్పరిచిన జాతీయ విద్యాసంస్థ(1906) లోని సభ్యులు?**
1) వల్లభాయ్ పటేల్, రవీంద్రనాథ్ ఠాగూర్, బిపిన్ చంద్రపాల్
2) రవీంద్రనాథ్ ఠాగూర్, బిపిన్ చంద్ర పాల్, చిత్తరంజన్ దాస్
3) రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్‌చంద్ర బోస్, చిత్తరంజన్ దాస్
4) సుభాష్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్, రవీంద్రనాథ్ ఠాగూర్

**54. గ్రాంథిక భాషా లక్షణం కానిది?**
1) పదాల వాక్యాల నిర్మాణం నిర్దిష్టమైన సూత్రాలకు కట్టుబడి ఉండి ఏ మాత్రం సడలింపునకు ఆస్కారం లేకపోవడం
2) మాట్లాడే భాషతో పొంతన లేకపోవడం
3) సమగ్రమైన వ్యాకరణం ఉండటం
4) సరళమైన వ్యాకరణం ఉండటం

**55. భారత రాజ్యాంగంలోని ఎన్నో అధికరణం తమ ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి రాష్ట్రాలకు అధికారం ఇచ్చింది?**
1) 345 2) 352
3) 348 4) 354

**56. మాండలిక భాషా లక్షణాలు కానివి ?**
1) పరిమితి ప్రాంతంలో జనుల వ్యవహారంలో ఉండటం
2) ప్రాంతీయతా ముద్ర, తనదైన ప్రత్యేకత కలిగి ఉండటం
3) మూల భాషలో అంతర్భాగంగా కొనసాగకపోవడం
4) ప్రత్యేకమైన ఉచ్చారణ, పలుకుబడి, పద ప్రయోగాలు ఉండటం

**57. భారతదేశంలోని అధికార భాషలు, వాటికి సంబంధించిన రాష్ట్రాలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. కోక్ బోరోక్ | 1. సిక్కిం |
| బి. కొంకణి | 2. త్రిపుర |
| సి. నేపాలీ | 3. త్రిపుర, పశ్చిమబెంగాల్ |
| డి. బెంగాలీ | 4. గోవా |

**మొదటి వరుసలోని భాషలకు ఎ, బి, సి, డి లకు వరుసగా సరిపోయే రెండో వరుసలోని రాష్ట్రాలను గుర్తించండి.**
1) 2, 4, 1, 3 2) 1, 2, 3, 4
3) 2, 4, 3, 1 4) 2, 1, 4, 3

### ENGLISH CONTENT (58-72)

58. A) They walked into the garden
B) They entered into the garden.
Of the above two statements
1) only A is incorrect
2) only B is correct
3) Both A & Bare correct
4) Both A& B are incorrect

59. A) The preposition 'between' is used for two persons or things
B) The preposition 'among' is used for more than two persons or things
Of the above two statements
1) only A is correct
2) only B is correct
3) A is correct but B is incorrect
4) Both A& B are correct

60. A) He is afraid of going out alone at night
B) He is afraid to go out alone at night
In which of the above two sentence(s), prepositions are used correctly.
1) only in A 2) only in B
3) Both in A & B 4) None

61. A) He was here before ten
B) He never comes here before
In which of the above two sentence(s), the word 'before' is used as preposition.
1) only in A 2) only in B
3) Both in A & B 4) None



**62. Choose the word that takes the preposition 'of' after it**
1) accused 2) boast
3) fond of 4) above all

**63. Choose the sentence with incorrect preposition**
1) He died on 30th January in 1948
2) I meet him in every month
3) Sunitha was dressed in saree
4) Sheela is still at 16

**64. He is running .....the road.**
1) into 2) along
3) in 4) through

**65. I have been working here ....the last year.**
1) from 2) for 3) since 4) of

**66. These artificial flowers are.... silk**
1) made from 2) made with
3) made of 4) made by

67. A) I am going home B) I am going to home
Of the above two sentences
1) only A is correct
2) Only B is correct
3) Both A & B are correct
4) Both A&B are incorrect

**68. One day in 1946, when she was travelling by a train, Mother Teresa heard what seemed to her a clear call from God.**
Choose the correct preposition of the underlined word.
1) on 2) to 3) with 4) for

**69. The test tube is heated ...the Bensen Burner.**
1) in 2) on 3) over 4) of

**70. The meeting is.... 5 pm... the hall ...your room.**
1) at, in, besides 2) in, at, on
3) at, in, beside 4) at, on besides

**71. The child was born....Monday.**
1) on 2) of 3) with 4) in

**72. I am not acquainted ......this area.**
Choose the correct preposition that fits the blank.
1) to 2) for 3) with 4) in

### ENGLISH METHOD (73-79)

**73. Which of the among the options is related to the chapter 4 of NCFTE 2009?**
1) To enable learner ask different questions in the class room
2) To enable children do several activities
3) To enable teachers listen to students with empathy
4) To enable learners peruse investigations

**74. Which is not the academic standard in CCE?**
1) Creative Expression
2) Conventions of Writing
3) Pre-Reading process
4) Listening and speaking

75. Scholastic Achievement, cognitive growth and social Tolerance are promoted by ....
1) Monolingualism
2) Bilingualism
3) Multilingualism
4) None of the above

**76. Identify the aspect which is not suggested by chapter - 3 of NCF - 2005.**
1) To do little language Activities
2) To ask different situational questions
3) To pursue Investigations
4) To express the Experiences of learners

**77. Which of the below is the specific objectives of Teaching English is upper primary students.**
1) Receiving pomes
2) Enacting small dramas
3) Understanding and using different types of discourses
4) Understanding words and small sentences

**78. Which of the below is in correct of teaching English?**
1) From known to unknown
2) From simple of complex
3) From deduction to induction
4) From real to unreal

**79. Which of the below is not the feature of holistic treatment?**
1) It takes care of skill development
2) It focuses on product rather than process
3) It proceeds from whole to part
4) It is learner - centered

### మ్యాథ్స్ కంటెంట్

**80. ఒక వ్యక్తి తన సంపాదనలో 1/3వ వంతు ఆహారాన్ని మిగిలిన దానిలో 1/4వ వంతు అద్దెకు, ఇంకామిగిలిన దానిలో 2/5 వంతు స్కూల్‌కు, అతనిపొదుపు 1200 అయితే సంపాదన ఎంత?**
1) 3000 2) 4000
3) 6000 4) 9000

**81. ఒక విద్యార్థిని ఒక సంఖ్య యొక్క 2/3 వంతు లెక్కించమంటే అతను పొరపాటున ఆ సంఖ్యను 2/3 చేత భాగించాడు. కాబట్టి రావాల్సిన సమాధానం కంటే 30 ఎక్కువ వస్తుంది. అయితే ఆ సంఖ్య?**
1) 24 2) 28 3) 30 4) 36

**82. కింది వాటిలో సరైనవి?**
ఎ. $\sqrt{0.\overline{4}} = 0.\overline{6}$
బి. 16200ను 5 యొక్క 9వ గుణిజంతో గుణించిన అది సంపూర్ణ ఘనం అవుతుంది
సి. ఒక సంఖ్యలో 4 అంకెలు ఉంటే దాని వర్గంలో గరిష్ఠంగా 8 అంకెలు ఉంటాయి
1) ఎ, బి, సి 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, సి

**83. ఎ, బి లు పూర్ణ సంఖ్యలు, అయితే ఎ<బి<ఎ+బి. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
1) (ఎ), (బి) లు రుణ పూర్ణ సంఖ్యలు
2) (ఎ), (బి) లు ధన పూర్ణ సంఖ్యలు
3) (ఎ) రుణ, (బి) ధన పూర్ణ సంఖ్యలు
4) ఏదీకాదు

**84. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. (ఎ) రుణ పూర్ణ సంఖ్య, (ఎన్) సరి సంఖ్య అయితే ఎ . ఎన్ ధన పూర్ణ సంఖ్య అవుతుంది.
బి. (–2).2024 ధన పూర్ణ సంఖ్య
1) (ఎ), (బి)లు సత్యం, (ఎ) అనేది (బి)కు సరైన వివరణ
2) (ఎ), (బి)లు సత్యం, (బి) అనేది (ఎ) కు సరైన వివరణ
3) (ఎ) అసత్యం, (బి) సరైన వివరణ
4) (ఎ) సత్యం, (బి) సరైన వివరణ కాదు

**85. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
ఎ. ఒక పూర్ణ సంఖ్యను –1చేత భాగిస్తే దాని గుణకార విలోమాన్ని పొందుతాం
బి. [illegible] అనేది స్థిత్యంతర ధర్మం
సి. అన్ని అకరణీయ సంఖ్యలకు గుణకాల విలోమాలు ఉన్నాయి
డి. ఎ, బిలు రెండు పూర్ణ సంఖ్యలు అయితే ఎ–బి పూర్ణ సంఖ్య కాదు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) ఎ, డి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 51.4 | 52.3 | 53.2 | 54.4 |
| 55.1 | 56.3 | 57.1 | 58.1 |
| 59.4 | 60.3 | 61.1 | 62.4 |
| 63.2 | 64.2 | 65.2 | 66.3 |
| 67.2 | 68.1 | 69.3 | 70.3 |
| 71.1 | 72.3 | 73.3 | 74.3 |
| 75.3 | 76.3 | 77.3 | 78.3 |
| 79.2 | 80.2 | 81.4 | 82.1 |
| 83.2 | 84.1 | 85.3 | |

ప్రాక్టీస్ బిట్స్ రూపొందించిన వారు
తెలుగు – గణేశ్
ఇంగ్లిష్ – రాజేంద్ర చారి
మ్యాథ్స్ – బీవీ రమణ
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్